కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 14: ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం అసెంబ్లీ వద్ద కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుపరచడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రతిపక్ష నాయకులను తిట్టడంతో పాటు అసెంబ్లీలో రెచ్చగొట్టి ప్రసంగాలు తప్పా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పకపోవడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.

అసెంబ్లీ వద్ద పార్టీ ఎమ్మెల్యేల ధర్నాలో మీడియాతో మాట్లాడుతున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

విద్యార్థులు రాణించాలి..

పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. బుధవారం అల్వాల్ లయోలా డిగ్రీ, పీజీ కాలేజీలో నీగోట్యీం 2కే24 అవగాహన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జోజి రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏఎం జోసెఫ్ కుమార్, ప్రొఫెసర్ డాక్టర్ లింబాద్రి, డీన్ డాక్టర్ రాచేల్ శాలిని, మేరి ప్యట్రిసియ, నాయకులు పరమేశ్, అరుణ్‌జేజ తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో మీరే ఆదర్శం

నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో మీరు కనబర్చిన ప్రతిభ మాకు ఆదర్శమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం బోయిన్‌పల్లిల్లోని క్యాంప్ కార్యాలయంలో ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో జరిగిన 5వ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ 2024లో విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఎల్ఆర్ఐటీ చైర్మన్, రాష్ట్ర నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ లైఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు న్యాయం చేయండి..

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 14: వినాయకనగర్ డివిజన్ దినకర్‌నగర్, తారకరామానగర్ బస్తీల్లో 30 సంవత్సరాల నుంచి నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్న వారికి ఈనెల 7న రైల్వేశాఖ నోటీసు జారీ చేసిన నేపథ్యంలో ఏడీఆర్ఎం గోపాల్‌కు వినతి పత్రాన్ని అందజేసిన సంగతి విధితమే. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.. స్థానికులతో కలిసి ఏడీఆర్ఎం గోపాల్‌ను కలిసి పేదలకు న్యాయం జరిగేలా కృషి చేయాలని, ఏన్నో ఏండ్లుగా స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతున్నారని, తెలంగాణ ప్రభుత్వం ధ్రువీకరణ పత్రాలు కూడా ఉన్నాయని తెలిపారు. ధ్రువీకరణ పత్రాలు ఉన్నా కూడా రైల్వే అధికారులు నోటీసులు జారీచేయడం సరైనది కాదన్నారు. వెంటనే వారికి న్యాయం చేయాలని కోరారు. అందుకు రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు పరశురాంరెడ్డి,. అంజయ్య, సురేశ్, ఫరీద్, శ్రీకాంత్, అమీర్ పాల్గొన్నారు.

రైల్వే ఏడీఆర్ఎం గోపాల్‌ను కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

జవహర్‌నగర్ కమిషనర్‌గా తాజ్‌మోహన్‌రెడ్డి

జవహర్‌నగర్, ఫిబ్రవరి 14: జవహర్‌నగర్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా తాజ్‌మోహన్‌రెడ్డి బుధవారం కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ..కార్పొరేషన్ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందజేస్తానని తెలిపారు. అనంతరం నూతన కమిషనర్‌కు మున్సిపల్ ఆర్‌వో ప్రభాకర్‌యాదవ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, నాయకులు రాజుయాదవ్, వినయ్‌కుమార్, మిట్టుయాదవ్, యాదగిరియాదవ్, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌గా నాగిరెడ్డి

మేడ్చల్, ఫిబ్రవరి 14: మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌గా బుధవారం నాగిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వెళ్తున్న కమిషనర్ త్రిలేశ్వర్‌రావును కౌడె మహేశ్ కలిసి వీడ్కోలు చెప్పారు. అలాగే మేడ్చల్‌కు వచ్చిన బదిలీపై వచ్చిన నాగారెడ్డికి స్వాగతం పలికారు.

తూంకుంట కమిషనర్‌గా వెంకటగోపాల్

శామీర్‌పేట, ఫిబ్రవరి 14 : తూంకుంట మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా ఆర్.వెంకటగోపాల్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు మేనేజర్ శ్రవణ్‌కుమార్, టీఎన్‌జీవో ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, సిబ్బంది పుష్పగుచ్ఛంతో స్వాగతించారు.


విగ్రహప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, భక్తులు

వైభవంగా ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ

జవహర్‌నగర్, ఫిబ్రవరి 14: ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని పెప్రసీకాలనీలో ముత్యాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ బూడిద వెంకటేశ్ ఆధ్వర్యంలో ముత్యాలమ్మ ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మల్లారెడ్డి, కార్పొరేటర్ నిహారికగౌడ్, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్ హాజరై అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం అన్నదానంచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి

కాప్రా, ఫిబ్రవరి 14: అన్ని కాలనీల్లో భూగర్భడ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. బుధవారం బాబానగర్, హనుమాన్‌నగర్ కాలనీల సరిహద్దులో భూగర్భడ్రైనేజీ సమస్య పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన బకెట్ క్లీనింగ్ వ్యవస్థను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి మాట్లాడుతూ ...త్వరలోనే మ్యాన్‌హోల్‌లో పూడికను తొలగించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్‌శేఖర్, బాలమణి, సుజాత నాయక్, కామేశ్వరి, సుజాత సంతోష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పుల్వామ దాడిలో అమరులకు నివాళి

ఏఎస్‌రావునగర్ డివిజన్, ఈసీఐఎల్ చౌరస్తాలో భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బుధవారం వాలెంటెన్స్ డేకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టి పుల్వామ దాడిలో అమరులైన వీర జవాన్‌లకు నివాళులర్పించారు. కార్యక్రమంలో భజరంగ్‌దళ్ కుషాయిగూడ ప్రకాండ కన్వీనర్ సాకేత్ అరుణ, కుషాయిగూడ కన్వీనర్ రాగిరి సాకేత్, సభ్యులు సాయిప్రణీత్, వేణు, అభియాదవ్, కార్తీక్ పాల్గొన్నారు. – *చర్లపల్లి, ఫిబ్రవరి 14*

ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్ బదిలీ..

కాప్రా, ఫిబ్రవరి 14: కాప్రా సర్కిల్ యూసీడీ విభాగం ప్రాజెక్టు అధికారి బోడ శ్రీనివాస్‌ను ఖైరతాబాద్ సర్కిల్‌కు బదిలీ చేస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం పనిచేస్తున్న పీఓ శ్రీనివాస్ కాప్రా సర్కిల్ నుంచి బుధవారం రిలీవ్ అయ్యారు. ఆయన స్థానంలో ఖైరతాబాద్ ప్రాజెక్టు అధికారి దామోదర్ విధుల్లో చేరాల్సి ఉంది.

అభివృద్ధి పనులు చేపట్టాలి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 14: అభివృద్ధిపనులను త్వరగా చేపట్టాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ బుధవారం సికింద్రాబాద్‌లోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు కలిసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ అనిల్‌రాజ్, ఈఈ లక్ష్మణ్, డీఈ మహేశ్, సిటీ ప్లానర్ ప్రదీప్ కార్పొరేటర్ సునీత పాల్గొన్నారు.

16వ వార్డు చండిశ్వరీనగర్‌కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం..

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 14: ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ 16వ వార్డు చండిశ్వరీనగర్ కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.4.50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను బుధవారం చైర్మన్ ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్, అధికారులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండోలో పతకాల పంట

ఇటీవల నిర్వహించిన 5వ ఓపెన్ స్టేట్ తైక్వాండో చాంపియన్‌షిప్ స్పారింగ్ నాకౌట్ పోటీల్లో 'రణ్‌వీర్' తైక్వాండో విద్యార్థులు పాల్గొని బంగారు, రజత పతకాలు సాధించారు. బుధవారం రణ్‌వీర్ త్వైకాండో మాస్టర్ రమేశ్ విద్యార్థులను అభినందించారు.

– *జవహర్‌నగర్, ఫిబ్రవరి 14*

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

ఉప్పల్, ఫిబ్రవరి 14: ప్రైవేట్ డిగ్రీ కళాశాలలపై ప్రభుత్వం చిన్నచూపు తగదని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాల అసోసియేషన్ అధ్యక్షుడు రాపర్తి సురేశ్ గౌడ్ అన్నారు. ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాల అసోసియేషన్ ప్రతినిధుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే ఆఫ్‌లైన్ క్యాంపస్ ఆపివేయాలని బీబీఏ, బీసీఏ, బీఎంఎస్ కోర్సులకు సంబంధించి ఏఐసీటీ నుంచి మినహాయించాలని తీర్మానం చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాల అసోసియేషన్ అధ్యక్షుడిగా రాపర్తి సురేశ్‌గౌడ్ ఎన్నికైనారు. ప్రధాన కార్యదర్శిగా భాస్కర్ నాయక్, కోశాధికారిగా రమేశ్‌బాబును ఎన్నుకున్నారు. ఈమేరకు వీరిని పలువురు అభినందనలు తెలియజేశారు.

అట్టహాసంగా జడ్పీ స్కూల్ వార్షికోత్సవం

తూంకుంట మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టున్నాయి. ఈ డీఈవో విజయకుమారి, కార్యక్రమంలో కౌన్సిలర్ రాజ్‌కుమార్ యాదవ్, కో ఆప్షన్ సభ్యుడు శ్రీధర్‌రెడ్డి, ఎంఈవో వసంతకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. – *శామీర్‌పేట, ఫిబ్రవరి 14*

శామీర్‌పేట ఎంపీడీవోగా మమతాభాయి

శామీర్‌పేట, ఫిబ్రవరి 14: శామీర్‌పేట ఎంపీడీవోగా మమతాభాయి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎల్లూభాయిబాబు, జడ్పీటీసీ అనితలాలయ్య, ఎంపీవో మంగతాయారు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, ప్రజలు ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

ఘట్‌కేసర్ ఎంపీడీవోగా గీతారెడ్డి

ఘట్‌కేసర్,ఫిబ్రవరి14: ఘట్‌కేసర్ మండల పరిషత్ అధికారిగా ఎల్.గీతారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవోకు కార్యాలయంలో ఎంపీపీ సదర్శన్ రెడ్డి,ఎంపీటీసీ శోభారాణి దామోదర్‌రెడ్డి, సిబ్బంది స్వాగతం పలికారు.

శ్రీగిరి వేంకటేశ్వర స్వామికి పూజలు

ఘట్‌కేసర్,ఫిబ్రవరి14: పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్‌లోని శ్రీగిరి వేంకటేశ్వ స్వామి ఆలయ 7వ వార్షికోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారులు హోమం,అభిషేకం,కళ్యాణం,ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు,మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ బి.హరిప్రసాద్‌రావు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ గుప్త, సెక్రటరి నవీన్ కుమార్, భక్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

శామీర్‌పేట, ఫిబ్రవరి 14: అలియాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్, 33-11కేవీ సంపన్‌బోల్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జగ్గంగూడ, సంపన్‌బోల్ గ్రామాలకు, పరిశ్రమలకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

మేడ్చల్ పట్టణంలో..

మేడ్చల్: మేడ్చల్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీ, సూర్యనగర్, మల్లికార్జున్‌నగర్ కాలనీలకు విద్యుత్ సరఫరాను గురువారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు పట్టణ ఏఈ శశిధర్ రెడ్డి తెలిపారు.

మోదీ ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదు

రామంతాపూర్, ఫిబ్రవరి 14: రైతు చట్టాలు, కార్మిక చట్టాలను తెచ్చి కార్మికులను, రైతులను నడ్డి విరుస్తున్న ప్రధాని మోదీ ప్రభుత్వానికి తగిన మూల్యం చెల్లించక తప్పదని ఉప్పల్ ఏఐటీయూసీ నాయకులు విమర్శించారు. బుధవారం ఉప్పల్ పారిశ్రామిక వాడలోలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె. వెంకన్న, వెంకటేశ్,ఆంజనేయులు,వెంకట్రావ్,పరమేశ్,బూరుగు మారుతీరావు,తిప్పని సంపత్ కుమార్,సయ్యద్ అలి,ఎం వినోద,సీపీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ పారిశ్రామికవాడలో ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

ఘనంగా డిప్యూటీ మేయర్ జన్మదినం..

పీర్జాదిగూడ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్ జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేయర్ వెంకట్‌రెడి కలిసి జన్మదిన వేడుకలకు హాజరై పుష్పగుచ్ఛాన్ని అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు దర్గ దయాకర్‌రెడ్డి, పప్పుల అంజిరెడ్డి, కార్పొరేటర్లు ఉన్నారు. – *పీర్జాదిగూడ,ఫిబ్రవరి14*

అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేంది లేదు

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 14: అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని మల్కాజిగిరి డీసీ రాజు, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం నేరేడ్‌మెట్ డివిజన్ ఆర్కేపురంలో అక్రమ నిర్మాణాలపై పలువురు స్థానికులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అక్రమ నిర్మాణాలను అధికారులు పరిశీలించి బుధవారం పోలీస్ బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు.కార్యక్రమంలో పోలీసులు, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో..

మేడ్చల్: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డులో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అరికట్టాలని స్థానికులు జాకట ప్రేమ్‌దాస్, రాజ్‌కుమార్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాల వల్ల మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయం కూడా కోల్పోవాల్సి వస్తుందన్నారు.

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ముగింపు

ఉప్పల్, ఫిబ్రవరి 14 : ఉప్పల్ రింగ్‌రోడ్డులో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాచకొండ ట్రాఫిక్ డీసీపీ కె.మనోహర్, రాచకొండ రోడ్డు సేఫ్టీ ఏసీపీ జావీద్ హాజరైనారు. అనంతరం వారు హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు, డ్రంక్ అండ్ డ్రైవ్, అధిక వేగం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి వారు ప్రతిజ్ఞ చేశారు. ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించవద్దని పేర్కొంటూ వాహనదారులకు పువ్వులు అందించారు. కార్యక్రమంలో అధికారులు అర్జున్, నరేంద్ర, అనీశ్ కుమార్, సుజాత, వసుధ పాల్గొన్నారు.

సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

నేడు కీసరలో గ్రామసభ

కీసర, ఫిబ్రవరి 14: కీసర గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం ఉదయం 9గంటలకు ప్రత్యేక పారిశుద్ధ్యంపై గ్రామసభను నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి గంగన్న తెలిపారు.

దివ్యాంగుల సేవా ప్రదాత ఉమ్మర్ ఖాన్

బధిరుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న హెల్లెన్ కెల్లర్ విద్యా సంస్థల చైర్మన్ పి. ఉమ్మర్ ఖాన్

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 14: దివ్యాంగుల సేవా ప్రదాత, బధిరులకు ఉన్నత విద్య కల్పించడానికి తాను చేస్తున్న వృత్తిని సైతం త్యాగం చేసిన బధిరుల ఆశాజ్యోతి పి. ఉమ్మర్ ఖాన్ అని ప్రిన్సిపాల్ అంజయ్య కొనియాడారు. బుధవారం నేరేడ్‌మెట్ శ్రీకాలనీలోని హెల్లెన్ కెల్లర్ బధిరుల కళాశాలలో చైర్మన్ ఉమ్మర్ ఖాన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బధిరుల మధ్య కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుకుమార్, ఆర్ముగం, సమీ ఉల్లా ఖాన్, ఉబేదుల్లాఖాన్, ప్రమీల పాల్గొన్నారు.

ఇన్నోవా ఢీకొని తీవ్రగాయాలు

ఘట్‌కేసర్,ఫిబ్రవరి14: ఘట్‌కేసర్ పోలీస్టేషన్ పరిధిలోని శివారెడ్డిగూడ వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం...కీసర మండలం రాంపల్లికి చెందిన డప్పు ప్రశాంత్,శ్రీకాంత్ రాత్రి బైక్‌పై ఘట్‌కేసర్ నుంచి రాంపల్లికి వెళుతుండగా ఎదురుగా ఇన్నోవా వేగంగా వచ్చి వారి బైక్‌ను ఢీకొట్టి వెళ్లిపోయింది. దీంతో బైక్‌పై ఉన్న యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వారిని 108లో చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు.బాధిత కుంటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.అయితే సకాలంలో వారిని దవాఖానకు చేర్చిన కీసర 108 సిబ్బంది ఈఎంటీ రవి,పైలెట్ రాంచందర్‌ను గాంధీ దవాఖాన వైద్యులు అభినందించారు.

బ్రాహ్మణ సేవా సమితి ఆర్థిక సాయం

రామంతాపూర్,ఫిబ్రవరి 14: ఆకెళ్ల ప్రభాకరశర్మ కృత్రిమ కాలు కోసం రామంతాపూర్ సనాతన వైదిక బ్రాహ్మణ సేవా సమితి నగదు సహాయం చేసింది. మోకాలు పాదం దగ్గర కదలికలు ఉండే విధంగా అమెరికాటెక్నాలజీతో తయారు చేసిన కాలు కోసం బుధవారం రూ.55 వేల చెక్కును సంఘం అధ్యక్షులు పాలపర్తి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి ఒగిరాల రమేశ్ , మల్లాది లక్ష్మీమోహన్ , కోశాధికారి చల్లా వెంకటేశ్వర్‌రావులు ప్రభాకరశర్మకు అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

ఉప్పల్, మేడ్చల్, మల్కాజిగిరి నియోజకవర్గాలోని పలు ప్రాంతాల్లో బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి అమ్మవారికి భక్తులు అభిషేకాలు ,ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– *మేడ్చల్/రామంతాపూర్/నేరేడ్‌మెట్/ఉప్పల్, ఫిబ్రవరి 14*

వేర్వేరు చోట్ల ముగ్గురు అదృశ్యం

జవహర్‌నగర్, ఫిబ్రవరి 14: వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యమయ్యారు. ఈ ఘటనలు జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నాయి. ఎస్హెచ్‌వో సీతారాం కథనం ప్రకారం... యాప్రాల్‌లోని జేజేనగర్‌కాలనీ నివాసం ఉండే సురేశ్‌కుమార్ కుమార్తె ఎస్తేర్ రాణి(18) ఇంటర్ మొదటి సంవత్సరం చదివి ఇంటి వద్దనే ఉంటుంది. బుధవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో

జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని శ్రీరామ్‌నగర్‌కాలనీలో మస్కికర్ శ్రీనివాస్‌మూర్తి, భార్య సవిత, కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటున్నారు. శ్రీనివాస్‌మూర్తి(63) గతనెల 28న నిజామాబాద్‌కు వెళ్తున్నానని చెప్పి వెళ్లి తిరిగిరాలేదు. ఆయన ఆచూకీ వెతికినా సమాచారం లభించలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కూలి పని కోసం వెళ్లి..

పీర్జాదిగూడ: ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం....వరంగల్ జిల్లా లక్ష్మీపురం గ్రామానికి చెందిన జున్ను దయాకర్ (43) కూలి పని చేస్తుంటాడు. కూలి పని నిమిత్తం ఈనెల 7న బోడుప్పల్ కార్పొరేషన్ రాజీవ్‌నగర్ కాలనీలో ఉంటున్న తెలిసిన వాళ్ల ఇంటికి వచ్చి మరుసటి 8వ తేదీన ఉదయం పని కోసం వెళ్లి తిరిగి రాలేదు. ఆతని ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో బుధవారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE, MEDCHAL- MALKAJGIRI DIST AT KUSHAYAGUDA
IN
OS NO. 18/2024
Between:
1. Smt. KOTAGIRI UMA RANI W/o Late KOTAGIRI RAMESH, Aged about 51 years, Occ: Housewife,
2. KOTAGIRI SUJITH KUMAR S/o Late KOTAGIRI RAMESH, Aged about 30 years,
3. KOTAGIRI SAI PRASHANTH KUMAR, S/o Late KOTAGIRI RAMESH, Aged about :28years,,
(Sl. No.2 and 3 are Represented by their Notarized GPA holder KOTAGIRI RANDEEP KUMAR, S/o Late KOTAGIRI RAMESH, Aged about:26years,)
4. KOTAGIRI RANDEEP KUMAR, S/o Late KOTAGIRI RAMESH, Aged about: 26years,
(All are Residents at H.No.3-4-119/F/3/1A, Nehru Nagar, Ramanthapur, HYDERABAD, Telangana State)
....Plaintiffs
AND
1. B. Vijay Kumar, s/o Boda Veeresham H. No.2-2-107/tn/20, T.N. Nagar, Near Pochamma Temple, Miyapur, Tirumalgiri, Hyderabad-49.
2.All concerned
....Defendants/Respondents
NOTICE
To, All Concerned
Please take notice that the Plaintiffs/Petitioners filed the above O.S. against R-1 and all the concerned for issuance of Declaration of Legal Heirs to petitioners who are Legal Heirs of Late KOTAGIRI RAMESH and you are hereby summoned to appear before the Court on 26.02.2024 at 10.30 AM before the HON'BLE DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DIST AT KUSHAYAGUDA in person or by an advocate duly instructed. If you fail to appear on the above said date and time, the matter will be heard and determined on merits.
(BY ORDER OF THE